క్లుప్తంగా

చెక్కు అందజేత



పాలకుర్తి: కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండి అనారోగ్యంతో మృతిచెందిన బమ్మెర గ్రామానికి చెందిన జిట్టబోయిన మధు కుటుంబానికి బుధవారం మంత్రి బీమా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. గోపాల్, శంకరయ్య, గోపి, సుధాకర్, నాగరాజు, యాకయ్య పాల్గొన్నారు.

విజయదుర్గాదేవికి బోనాలు



రఘునాథపల్లి: మండలకేంద్రంలో కొనసాగుతున్న గ్రామ దేవతల ఉత్సవాల్లో భాగంగా బుధవారం గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో విజయదుర్గాదేవికి బోనాలు చేశారు. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మహిళలతో కలిసి బోనం నెత్తిన పెట్టుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీ రఘుచందర్ నేతృత్వంలో పోలీసులు బందో బస్తు నిర్వహించారు. సర్పంచ్ పోకల శివకుమార్, జెడ్పీటీసీ బొల్లం మణికంఠ, మాజీ ఎంపీపీ కుమార్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ రాంబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



జనగామ రూరల్: కుసుమకుమారి హరినాథ బాబా కల్యాణ వార్షికోత్సవానికి హాజరవ్వాలని కమిటీ నిర్వాహకులు బుధవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 15,16,17 తేదీల్లో సూర్యాపేట రోడ్డులోని అమరనాథ ధ్యాన మందిరంలో హరినాథ బాబా కల్యాణ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కె.పరుశరాములు, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

బచ్చన్నపేట: స్థానిక బావండ్ల సానియా ఇంటర్మీడియట్‌లో 957 మార్కులు సాధించింది. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ బుధవారం సానియాను సన్మానించారు.

'లైసెన్స్ రద్దు చేస్తాం..'

తరిగొప్పుల: అధిక ధరలకు మద్యం విక్రయిస్తే లైసెన్సు రద్దు చేస్తామని స్టేషన్‌ఘనపూర్ ఆబ్కారీ సీఐ భాస్కర్‌రావు హెచ్చరించారు. బుధవారం మండలకేంద్రంలోని నందినీ, కాళీకామాత వైన్స్ షాపులను ఆయన తనిఖీ చేశారు. మద్యం నిల్వల రికార్డులను పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం దుకాణాలు తెరిచి ఉంచాలని సూచించారు.

ఆటో, బైక్ ఢీ..

బచ్చన్నపేట: మండల కేంద్రానికి చెందిన పురాణం రాంబాబు బుధవారం బైక్‌పై నక్కవానిగూడెం మీదుగా బచ్చన్నపేటకు వస్తున్నాడు. ఎదురుగా వస్తున్న ఆటో అదుపు తప్పి ఢీకొనగా రాంబాబుకు గాయాలయ్యాయి. స్థానికులు జనగామ ఆస్పత్రికి తరలించారు.

రైలునుంచి జారిపడి వ్యక్తికి తీవ్రగాయాలు

చిల్పూరు: సికింద్రాబాద్ నుంచి కాజీపేటకు వెళ్తున్న రైలు నుంచి వ్యక్తి జారిపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ఈఎంటీ హరికృష్ణ, పైలట్ యాకయ్య అందించిన వివరాల ప్రకారం.. వంగాలపల్లి రైల్వే గేట్ సమీపంలో బుధవారం సికింద్రాబాద్ నుంచి కాజీపేటకు వెళ్తున్న రైలు నుంచి ములుగు జిల్లా కొత్తూరుకు చెందిన దోమటి రవికుమార్ జారి కిందపడి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఎంజీఎంలో చేర్పించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

గీతకార్మికుడి మృతి

జనగామ రూరల్: శామీర్‌పేటకు చెందిన గీత కార్మికుడు మార్క సిద్దులు(54) బుధవారం తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. కల్లు తీయడానికి తాటి వనంలోకి వెళ్లి ప్రమాదవశాత్తు పైనుంచి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎంపీపీ మేకల కళింగరాజు మృతదేహం వద్ద నివాళులర్పించారు.

జాగ్రత్తలు పాటించాలి

నర్మెట: ప్రస్తుత వేసవి నేపథ్యంలో ఉపాధి పనుల చేసే కూలీలు జాగ్రత్తలు తీసుకుంటూ రోజూ వారివేతనం రూ.272 వచ్చేలా వచ్చేలా చూసుకోవాలని డీఆర్డీఓ రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు వెల్దండ, కన్నెబోయినగూడెం, బొమ్మకూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన బుధవారం పరిశీలించి అధికారులకు, కూలీలకు సూచనలు చేసారు. సర్పంచ్‌లు వెంకటరమణారెడ్డి, హేమల తారాజలింగం, శంకర్‌నాయక్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అరవింద్‌చౌదరి తదితరులున్నారు.

'పది'లో సత్తా చాటిన విద్యార్థులు



అనుదీప్య (10జీపీఏ) | యామిని (10జీపీఏ) | ముక్కెర స్పందన (10జీపీఏ) | బి.హరిత (9.8 జీపీఏ) | మన్విత (9.8 జీపీఏ) | సామల అక్షయ (9.8 జీపీఏ) | ఎల్. దివ్య (9.7 జీపీఏ) | జె. వీరవైష్ణవి (9.7 జీపీఏ) | ఏదునూరి దీపిక (9.7జీపీఏ)

జనగామ రూరల్: టెన్త్ ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. జనగామ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు నోడల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. పెంబర్తి పాఠశాల నుంచి బి.అజయ్‌కుమార్, సిద్దెంకి పాఠశాల నుంచి ఎల్.సౌమ్య 10 జీపీఏతో మండల టాపర్లుగా నిలిచారు. వారిని హెచ్ఎం అభినందించారు.

టీఎస్‌ఆర్ఎస్ ఆదర్శం..

కొడకండ్ల: స్థానిక టీఎస్‌ఆర్ఎస్ బాలికలు ఉత్తమ ఫలితాలతో ఆదర్శంగా నిలిచారు. 82 మంది బాలికలకు అందరూ ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ తెలిపారు. శనిగరపు అనుదీప్య, నర్మెట్ట యామిని, చింతకింది స్పందన 10/10 జీపీఏ సాధించినట్లు చెప్పారు. ఎంజేపీ బాలికల గురుకులంలో 80 మందికి అందరూ పాసయ్యారు. కొడకండ్ల ఉన్నత పాఠశాలలో 34 మందికి 30, ఏడునూతుల హైస్కూల్‌లో 47కు 47, మొండ్రాయిలో 15కు 15, రామవరంలో 10కి 8, మోడల్‌స్కూల్‌లో 91కి 91 మంది ఉత్తీర్ణులైనారు. కస్తూరిబాలో 34 మంది బాలికలకు 33 మంది పాసయ్యారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలకేంద్రానికి చెందిన విద్యార్థిని జంగ వీరవైష్ణవి 9.7 జీపీఏ సాధించి మండల టాపర్ నిలిచింది.

నర్మెట మండలంలో..

నర్మెట: మండల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి బాలురు141, బాలికలు 183 మంది పరీక్ష రాయగా.. 123 మంది బాలురు, 155 మంది బాలికలు ఉత్తీర్ణులైనారు. అమ్మాపురం పాఠశాలలో ఇద్దరికి ఇద్దరు ఫెయిల్ అయ్యారు. కాగా, మోడల్ స్కూల్ విద్యార్థినులు ఎం.మన్విత 9.8 జీపీఏ జి.మానస 9.7 జీపీఏ సాధించారు.

జఫర్‌గఢ్ మండలంలో..

జఫర్‌గఢ్: కూనూర్, ఉప్పుగల్లు, తిడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. కూనూర్ పాఠశాల నుంచి బాలబోయిన హరిత, కస్తూరి యోగి 9.8 జీపీఏతో మండల టాపర్లుగా నిలిచారు. మోడల్ స్కూల్‌లో 100 మందికి 99 మంది, వెలుగు గురుకుల పాఠశాల 77 మందికి 75, కస్తూర్బా నుంచి 28 మందికి 22, తమ్మడపల్లి (జి) పాఠశాల విద్యార్థులు 11 మందికి 8, హిమ్మత్ నగర్ 26 మందికి 20, తిమ్మంపేట 35 మందికి 33 మంది విద్యార్థులు పాసయ్యారు. మోడల్ స్కూల్, వెలుగు గురుకుల పాఠశాల, ఉప్పుగల్లు పాఠశాలల విద్యార్థులు ఎరుకుల ప్రావణ్య, ఎ.రాజేశ్వరి, సీహెచ్.కావ్యశ్రీ, ఎన్.కీర్తన 9.5 జీపీఏ సాధించారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: మండల పరిధి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 426 మంది పరీక్షలు రాయగా 329 మంది పాసయ్యారు. 10 జీపీఏ విభాగంలో ముక్కెర స్పందన(బాలయేసు హైస్కూల్), లాకావత్ దివ్య, భూక్య శ్రీవాణి (కడవెండి జాన్ డీబ్రిట్టో హైస్కూల్), 9.7 జీపీఏ విభాగంలో కొత్తం చిత్రజ(దేవరుప్పుల హైస్కూల్), మంద సాయికుమార్ (శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ దేవరుప్పుల) ప్రతిభ కనబర్చారు. వందశాతం ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల నోడల్ అధికారి ఉపేందర్, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు బ్రదర్ జేసురాజు, ఫాదర్ ఆర్.అంటోనీస్వామి ఎస్‌వీడీ, ప్రొక్యూరేటర్ ఫాదర్ ఫ్రాన్సిస్, టి.పాండుకృష్ణ, ఆయా స్కూళ్ల హెచ్ఎంలు అభినందించారు.

రఘునాథపల్లి మండలంలో..

రఘునాథపల్లి: రఘునాథపల్లి, వెల్ది, కుర్చపల్లి, భానాజీపేట, గబ్బెట, మండలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించి సత్తాచాటాయి. మొత్తం 14 ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా, మోడల్ స్కూల్, నాలుగు ప్రైవేట్ పాఠశాలల నుంచి 448 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 431 మంది ఉత్తీర్ణత సాధించారు. నిడిగొండ జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థిని సామల అక్షయ 9.8 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి తెలిపారు.

బచ్చన్నపేట మండలంలో..

బచ్చన్నపేట: మండలంలో మొత్తం 422 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 343 మంది పాస్ అయినట్లు మండల నోడల్ అధికారి కేవీఎల్ఎన్ మూర్తి తెలిపారు. మండల టాపర్లుగా బిషప్ తుమ్మ బాల విద్యార్థిని పి.తేజస్విని, ఆదర్శ పాఠశాల విద్యార్థిని బి.ప్రియ 9.8 జీపీఏ సాధించగా, వాణి స్కూల్ విద్యార్థి ఆముదాల శ్రీనివాస్‌రెడ్డి 9.3 జీపీఏ సాధించారని చెప్పారు.

లింగాలఘణపురం మండలంలో..

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని ఏదునూరి దీపిక 9.7 జీపీఏ ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. నవాబుపేట, వనపర్తి ఉన్నత పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 8 ఉన్నత పాఠశాలలు ఒక కేజీబీవీ, మోడల్ స్కూల్‌తో పాటు మరో రెండు ప్రైవేట్ స్కూల్‌లతో కలిపి 87.45 ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 50 శాతం పాసయ్యారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయానికి చెందిన పసుల హిమబిందు 10/10, డి.విఘ్నేష్ 9.8, కె.దీపిక, 9.7, ఎస్.వర్షిత్ 9.7 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ తెలిపారు. కార్మెల్ హైస్కూల్ విద్యార్థిని గంట సహస్ర 10 జీపీఏ, ప్రగతి విద్యాలయానికి చెందిన గిరగాని శ్రీకాంత్ 9.8 జీపీఏ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వీరమానేని వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని రచ్చ ఆకాంక్ష 9.8, గూడెల్లి ప్రవీణ 9.5 జీపీఏ సాధించినట్లు హెచ్ఎం శోభారాణి తెలిపారు.

రైతు సమస్యలు పట్టని బీఆర్ఎస్ సర్కార్



రైతులతో మాట్లాడుతున్న వివేక్ వెంకటస్వామి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్‌కు రైతుల సమస్యలు ఏమాత్రం పట్టడం లేదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి అన్నారు. స్థానిక ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం బస్తాకు 40 కిలోలు కాంటా చేయాల్సి ఉండగా మిల్లర్లు 42 కిలోలు చేయాలని రైతులను ఇబ్బంది పెట్టడం దారుణమన్నారు. నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయడంతోపాటు మిల్లర్లను అదుపు చేయాలని, అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్, గట్టు క్రిష్ణ, కె.శరత్‌కుమార్, గోనెల శ్రీనివాస్, చందు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

'అవినీతి ఎమ్మెల్యేలపై చర్య తీసుకోవాలి'

జనగామ రూరల్: 'దళిత బంధు' పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్, జిల్లా కన్వీనర్ రాజశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళిత బంధు పథకానికి సబంధించి సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి హైకోర్టులో పూర్తి స్థాయి విచారణ చేపట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు శ్యాంసన్, రవి, శ్రావన్, కోడిదేటి కుమార్, రవీందర్, యాదగిరి, అబ్బయ్య, కుమారస్వామి, చక్రపాణి, శ్రావన్‌కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నర్మెట: అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ ప్రతినిధులు రాజశేఖర్‌రెడ్డి, మహేందర్, ఎన్.రాజవేఖర్‌గౌడ్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో హన్మంతాపూర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని బుధవారం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఈ శిక్షణ వారానికి ఐదు రోజులు(సోమ-శుక్ర) 30 రోజులు, ఒక్కో బ్యాచ్‌లో 10వ తరగతి ఉత్తీర్ణులైన 18-35 వయసు కలిగిన 50 మంది ఉంటారని, శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రైనర్ వల్లాల రజిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభంలో మహిళలు

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి



కార్యదర్శులకు మద్దతు తెలుపుతున్న బేజాడి బీరప్ప

జనగామ రూరల్: గ్రామ పంచాయతీల్లో నాలుగేళ్లగా విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని జేపీఎస్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ డిమాండ్ చేశారు. సమ్మెలోభాగంగా కలెక్టర్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న శిబిరం వద్ద బుధవారం ఆయన మాట్లాడారు. నియామకంలో ప్రొబేషన్ పీరియడ్ మూడేళ్లుగా ఇచ్చి ఒక ఏడాది పెంచిన ప్రభుత్వం.. నేటికీ క్రమద్ధీకరించకపోవడం దారుణమన్నారు. కార్యదర్శుల కష్టంతో అనేక అవార్డులు వచ్చినా గుర్తించలేదని, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, బల్లా శ్రీనివాస్, మహిపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, సీఐటీయూ నాయకుడు వెంకన్న, ఎస్ఎఫ్ఐ నాయకుడు ధర్మభిక్షం, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజశేఖర్ మద్దతు తెలిపారు.

స్టేషన్‌ఘన్‌పూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై సీఎం కేసీఆర్ తక్షణమే స్పందించి పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కమిటీ సభ్యుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయాల వద్ద జేపీఎస్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఆత్మరక్షణకు కరాటే దోహదం

బచ్చన్నపేట: ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రామకృష్ణా విద్యాలయంలో వేద కరాటే అసోసియేషన్ మాస్టర్ పిచ్చెట్టి త్రివిక్రమ్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఉచిత కరాటే శిబిరాన్ని ఎస్సై నవీన్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు.

ఆలయంలో లాయర్ల పూజలు

చిల్పూరు: శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి బుధవారం నర్సంపేటకు చెందిన లాయర్లు ప్రత్యేక పూజలు చేశారు. లాయర్లు షేక్ రహముద్దీన్, రమేష్, సుధీర్‌కుమార్, సత్తయ్య పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన వీఓఏ సమ్మె

తరిగొప్పుల: వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం రెండోరోజు కొనసాగింది. జీవనజ్యోతి మండల సమాఖ్య కార్యాలయం ఎదుటు నిరసన తెలిపారు. అనంతరం డిమాండ్లను తెలియజేస్తూ ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం ఇచ్చారు.

అభినందనీయం

దేవరుప్పుల: రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం చేపడుతున్న కంటివెలుగుల శిబిరం అనాథ వృద్ధుల ముంగిట నిర్వహించడం అభినందనీయమని ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంపురం ప్రేమసదన్ శరణాలయంలోని అనాథ వృద్ధుల కోసం కంటివెలుగు శిబిరాన్ని నిర్వహించారు. వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు, మందులు పంపిణీచేశారు.

తమ్మడపల్లి(జీ)లో 'కంటివెలుగు'

జఫర్‌గఢ్: గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ అన్నెపు పద్మ ఆశోక్ కోరారు. మండలంలోని తమ్మడపల్లి (జి)లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పద్మ బుధవారం ప్రారంభించారు. ఎంపీటీసీ శివయ్య, ఉప సర్పంచ్ షర్ఫొద్దీన్ ఉన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు

తరిగొప్పుల: సీఎం కప్ క్రీడల్లో భాగంగా ఈనెల 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మండల స్థాయి క్రీడా పోటీల నమోదు కొనసాగుతుందని ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. 15-36 సంవత్సరాలు యువతీ, యువకులు జీపీ కార్యాలయంలో నమోదు చేసుకోవలసిందిగా సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

చిల్పూరు: చివరి గింజవరకు ధాన్యం ఎలా ఉన్నా కొంటామని చెబుతూనే మరోపక్క రైతుల పట్ల ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ విమర్శించారు. మండలంలోని ఫత్తేపూర్‌లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

దళితరత్న అవార్డుల ప్రదానం

కొడకండ్ల: సాంఘిక సంక్షేమ శాఖ తరుపున డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళితుల్లో సామాజిక విద్యాపరమైన, రాజకీయ అభ్యున్నతికి కృషి చేసిన మండలకేంద్రానికి చెందిన అందె చంద్రయ్య, రంగాపురం గ్రామానికి చెందిన సోమారపు వెంకన్నలకు దళితరత్న అవార్డులను బుధవారం అందజేశారు.

12న దివ్యాంగుల బస్‌పాస్ మేళా

జఫర్‌గఢ్: ఈ నెల 12న ఆర్టీసీ హనుమకొండ డిపో ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో దివ్యాంగుల ఉచిత బస్‌పాస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ బాబునాయక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల దివ్యాంగలకు బస్‌పాస్‌లు అందజేసేందుకు ప్రత్యేక మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాను దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పరామర్శ

రఘునాథపల్లి: గోవర్ధనగిరిలో బీఆర్ఎస్ నాయకుడు, రైతు దుస్స యాదగిరి (52) మంగళవారం వ్యవసాయబావి వద్ద విద్యుదాఘాతంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బుధవారం పార్టీ నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. నాయకులు తదితరులు ఉన్నారు.

వడిచర్లలో..

లింగాలఘణపురం: వడిచర్లకు చెందిన గండి యాదగిరి (65) అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, మృతదేహానికి బుధవారం ఎమ్మెల్యే రాజయ్య పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'ఏకశిల పబ్లిక్ స్కూల్' విజయదుందుభి



ఏకశిల విద్యార్థులను అభినందిస్తున్న ఉపేందర్‌రెడ్డి తదితరులు

జనగామ: జనగామ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు ఏకశిల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎస్ఎస్‌సీ ఫలితాల్లో విజయదుందుభి మోగించారు. 31 మంది విద్యార్థులు 10 జీపీఏ, 25 మంది 9.8, 25 మంది 9.7తో రికార్డు సృష్టించారు. మొత్తం 214 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 155 మంది 9.0 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల సెక్రెటరీ చిర్ర ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిర తదితరులు అభినందించారు.

'బాలయేసు' విద్యార్థుల ప్రభంజనం

దేవరుప్పుల: బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనాన్ని కనబర్చారు. ఈ పాఠశాల నుంచి 52 మందికిగానూ 10 జీపీఏ ఒకరు, 9.8 నలుగురు, 9.7 ఎనిమిది, 9.5 నలుగురు, 9.3 ఇద్దరు, 9.2 నలుగురు, 9.0 జీపీఏ ఐదుగురు, మిగితా విద్యార్థులు 7.3 జీపీఏ తగ్గకుండా ప్రతిభ కనబర్చారు. బుధవారం దశాబ్దానికి పైబిలుకు వరుస ఫలితాల విజయకేతనంతో కూడిన పాఠశాల కరదీపికలను పంపిణీ చేస్తూ జనగామ-సూర్యాపేట చౌరస్తాలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు బాణాసంచాకాల్చి సంబరాలు చేసుకున్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంటు బ్రదర్ జేసురాజు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



దేవరుప్పుల: బాలయేసు విద్యార్థుల విజయకేతనం

ప్రైవేట్ పాఠశాలల హవా



నెహ్రూపార్కు సెయింట్ పాల్స్ విద్యార్థుల విజయకేతనం



నెహ్రూపార్కు సెయింట్ మెరీస్ హైస్కూల్..

జనగామ: పట్టణంలోని నెహ్రూపార్కు ఏరియా సెయింట్ పాల్స్ హైస్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆరుగురు విద్యార్థులు 10/10, 9 మందికి 9.8, 22 మంది 9.7, 21 మంది 9.5, 12 మంది 9.3, 12 మంది 9.2, 93 మంది విద్యార్థులు 9.0 పైన జీపీను సాధించినట్లు ప్రిన్సిపాల్ మరియ జోసెఫ్ తెలిపారు. అనంతరం విద్యార్థులను ఆయన అభిందించారు.

నారాయణ స్కూల్..

జనగామ నారాయణ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎండి సమ్‌రిన్, బానోతు అఖిల 10 జీపీఏ సాధించగా, 9.7 జీపీఏ-5, 9.5-4, 9.3-1, 9.2-7, 9.0-7 విద్యార్థులు సత్తా చాచారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం రిజ్వాన్, ఆర్ఐ వేణు కుమార్, ప్రిన్సిపాల్ రిగ్నమ్ బిస్వకర్మ, అధ్యాపకులు విక్రమ్, మైఖేల్, శశికుమార్, శ్రీనివాస్, రాజశ్రీ, వావి, ప్రేమలత, చారి విద్యార్థులను అభినందించారు.

నెహ్రూపార్క్ ఏరియా సెయింట్ మేరీస్..

పట్టణంలోని నెహ్రూపార్కు ఏరియా సెయింట్ మెరీస్ స్కూల్‌లో 88 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, 100 శాతం ఫలితాలు నమోదు చేసుకున్నారు. ఎం సహస్ర 10 జీపీఏ, ఎం రేష్మ, స్ శ్రావ్య 9.8, 22 మంది విద్యార్థులు 9.0 సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ పద్మశ్రీదేవి, ప్రిన్సిపాల్ బసాని శ్రీధర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.



నారాయణ స్కూల్ విద్యార్థులను అభినందిస్తూ..

శ్రీ అరబిందో హైస్కూల్..

స్థానిక గ్రేయిన్ మార్కెట్ రోడ్డులోని శ్రీ అరబిందో హై స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. ముగ్గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించగా, 9 మంది 9.8, 5 మంది 9.7, 8 మంది 9.5, 4గురు 9.3, మరో నలుగురు 9.2, ఏడురుగు విద్యార్థులు 9.0 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ ఇ.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

ఎకరానికి రూ. 30వేలు ఇవ్వాలి

నర్మెట: ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేలు తక్షణమే పరిహారమందించడంతోపాటు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని వైఎస్సార్ టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇందుర్తి వెంకట్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంతో పాటు వెల్దండ, హన్మంతాపూర్‌లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు మానేగల మంజుల, జిల్లా పాదుప సంఘాల అధ్యక్షురాలు వసంత, బచ్చనప్నపేట మండలశాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, నర్మెట మండల నాయకులు రామకృష్ణ, మధు, శివ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

రఘునాథపల్లి: ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వైఎస్సార్ టీపీ మండల అధ్యక్షుడు ముసిపట్ల నరేష్‌బాబు అన్నారు. బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పలు గ్రామాల్లోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సత్తయ్య, భిక్షపతి, మధుకర్, వెంకటస్వామి, ఎలేంద్ర, కళమ్మ పాల్గొన్నారు.



నర్మెట: రైతులతో మాట్లాడుతున్న వెంకట్ రెడ్డి

ఆర్థికసాయం

జనగామ: జనగామ మండలం పెద్దపహాడ్‌లో ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన పుర్మ యాదగిరి కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చరు.



ఆర్థికసాయం అందజేస్తున్న నాగపురి కిరణ్

కవులు, రచయితలకు పుట్టినిల్లు పాలకుర్తి



పాలకుర్తి టౌన్: పాలకుర్తి ప్రాంతం కవులు, రచయితలకు పుట్టినిల్లని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. దివంగత ముదిగొండ విరూపాక్షయ్య రచించిన శ్రీసోమేశఖర శతకాన్ని ఆయన బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. సుమారు వందేళ్ల క్రితం నాటి శాతకాన్ని వెలికితీసి సంపాదకులుగా వ్యవహరించిన డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ కృషి ఆపూర్వమైనదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, సర్పంచ్ యాకంతారావు తదితరులు పాల్గొన్నారు.